

# కొల్లు పద్మకు ఘన సత్కారం

**కొత్తగూడెం, మార్చి13(కెరటం ప్రతినిధి)**

శ్రీనగర్ గ్రామ పంచాయతీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎమ్ జ్యోతి రాణి ఆద్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా అవార్డుల గ్రహీత, ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపిటిసి కొల్లు పద్మని ఘనంగా పూల బోకేలతో స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అనంతరం జ్యోతి రాణి మాట్లాడుతూ.. ఒక మహిళగా కాకుండా ఒక స్త్రీ శక్తిగా ఎంతోమంది పేదవారికి లేదనకుండా సోషల్ సర్వీస్ చేసి కరోనా లాక్‌డౌన్ టైంలో పారిశుద్ధ్య కార్మికులకు, వలస కూలీలకు మూడు నెలల పాటు ఒక అమ్మలాగా మంచి భోజనం పెట్టిన కొల్లు పద్మ ఇంకా శ్రీనగర్ ప్రభుత్వ పాఠశాలలో ఎంతో మంది పిల్లలను చేర్పించి వారు రోజు పాఠశాలకు వచ్చే విధంగా చేసేవారన్నారు. ఇలా ఒకటి కాదు రెండు కాదు



మహిళలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇచ్చి వారికి ఒక తోబుట్టువులాగా అండగా నిలిచిన ఆమెకు ఓటమనేది లేకుండా 2006 నుండి ఇప్పటివరకు శ్రీనగర్ ప్రజలు హ్యాట్రిక్ ఎంపీటీసీగా గెలిపించుకున్నారని పేర్కొన్నారు. ఎంపీటీసీ అనే పదం తన ఇంటి పేరుగా మార్చుకున్న ఆమె తెలంగాణ రాష్ట్రంలోనే కొల్లు పద్మ అని అంటే తెలియని వారు ఉండరేమో అనే విధంగా మినిస్టర్స్‌తో, ఎమ్మెల్యేలతో ప్రతి ఒక్కరి మన్ననలు పొందిన ఆమెను ఎన్నో అవార్డులు వరించాయని గుర్తుచేశారు. ఈ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమెని సన్మానించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూణెం నాగేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్, ఉర్దూ ఘర్ చైర్మన్ అన్వర్ పాషా, నాగరాజు, ప్రమీల, చాంద్ పాషా, సతీష్, ప్రభాకర్, లోగాని శ్రీనివాస్, మహమ్మద్ ఖాసీం, మదు, టీచర్స్ శౌరి, ఇందయ్య, సాదియా, తపస్సుం, మిద్దెమిల్స్ వారు శ్రీలత, స్రవంతి, భాగ్యలక్ష్మి, స్వప్న, పిల్లలు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## విజయ సంకల్ప సమ్మేళనానికి భారీగా తరలిన

# భద్రాద్రి బిజెపి శ్రేణులు

**కొత్తగూడెం, మార్చి13(కెరటం ప్రతినిధి)**

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన బిజెపి విజయ సంకల్ప సమ్మేళన కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా పెద్దసంఖ్యలో బయలు దేరిన బస్సులను కొత్తగూడెం పోస్టు అఫీస్ వద్ద బీజేపీ జిల్లా కె.వి రంగాకిరణ్ బీజేపీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయ సంకల్ప సమ్మేళనంలో ముఖ్యఅతిధిగా కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా హాజరవుతున్న నేపద్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి సుమారు 2000 మంది పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఆ పై స్థాయి నాయకులు, హాజరు కావడం జరిగిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పోలింగ్ బూత్ అధ్యక్షులు నుండి

**బీజేపీ జెండా ఊపి బస్సులను ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు కె.వి రంగాకిరణ్**



ఆ పై స్థాయి నాయకులను అందరిని ఎన్నికలకు



సిద్ధం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, రాబోవు ఎన్నికల్లో బీజేపీ విజయం తధ్యం అని, మూడవ సారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని దేశ ప్రజలు కోరుకొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలంచెర్వు శ్రీనివాసరావు, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు గొడుగు శ్రీధర్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్, మండల అధ్యక్షులు పోలీజు క్రాంతి కుమార్, యాదిగిరి, మహాబూబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాస్ రెడ్డి, పినపాక అసెంబ్లీ కన్వీనర్ పుణ్ణం బిక్షపతి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి,జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య,ముత్యాల వెంకటేశ్వర్లు, గంగపూరి దుర్గాప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ లోక్ అదాలత్‌ను

# సద్వినియోగం చేసుకోండి

**జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి జి.భానుమతి**

**కొత్తగూడెం, మార్చి13(కెరటం ప్రతినిధి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో ఈ నెల 16వ తారీకున (శనివారం) జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్విని యోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భాను మతి మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్ కేసులు, చిట్ ఫన్డ్ కేసులు, భూతగాదాలు కు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు కేసులు, టెలిఫోన్ కేసులు, కొట్టుకున్న కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## అలరించిన ఫేర్వేల్ డే వేడుకలు

**కొత్తగూడెం, మార్చి13(కెరటం ప్రతినిధి)**

జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ రుద్రంపూర్ నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఆత్మీయ వీడ్కోలు సమావేశమును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు జడ్పీ హైస్కూల్ హెచ్ఎం బాలాజీ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా షీ టీం ఎస్సై రమాదేవి, ఐఎన్‌టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ వెంకటేష్, మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, విశ్వ మాత మదర్ తెరిసా సేవా సంస్థ అధ్యక్షులు గూడెల్లి యాకయ్య, ఎస్ఎంసి శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు స్కూల్ డెవలప్మెంట్ కు సహకరించిన పెద్దలను సన్మానించడం జరిగింది. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో కేరింతలతో డాన్సులు నృత్యాలు పాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి, రాధా, ఆండాలు, దేవి, నాగేశ్వరరావు, రజియా సుల్తానా, చంద్రకళ, గణేష్, కృష్ణవేణి, ధీరజ్ ఇతరులు పాల్గొన్నారు.

## పారా అథ్లెట్ పావనికి కాంస్యం

**హైదరాబాద్, మార్చి13(కెరటం ప్రతినిధి)**




న్యూఢిల్లీలో జరుగుతున్న వరల్డ్ షూటింగ్ పారా స్పోర్ట్ ప్రపంచ కప్‌లో తెలంగాణకు చెందిన పావని బానోత్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి కాంస్య పతకం సాధించింది. ఈమె ఆదిత్య మెహతా ఫౌండేషన్‌లో శిక్షణ పొందారు. ఫైనల్స్‌లోకి నాలుగు జట్లు చేరాయి. అవి భారతదేశం, అమెరికా, బ్రెజిల్, న్యూజిలాండ్, వీటిలో భారత్, న్యూజిలాండ్ మధ్య కాంస్య పతకానికి పోటీ జరిగింది, భారత్ 17 పాయింట్లతో గెలుపొందింది. న్యూజిలాండ్ 15 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచింది. బ్రెజిల్ స్వర్ణం, అమెరికా రజతం గెలుచుకున్నాయి. ఆదిత్య మెహతా ఫౌండేషన్‌కు చెందిన 16 ఏళ్ల 11వ తరగతి విద్యార్థిని పావని, 15 ఏళ్ల కుష్బు 13 దేశాలకు చెందిన 46 మంది ప్రతిభావంతులైన బృందంలో అతి పిన్న వయస్కురాలుగా నిలిచారు. పావని తొమ్మిది నెలల కఠోర శిక్షణతో ఈ పతకం సాధించింది. ఆదిత్య మెహతా ఫౌండేషన్ బృందం, నవోదయ విద్యాలయ సమితి యొక్క జవహర్ నవోదయ విద్యాలయం (రంగారెడ్డి) సహకారంతో కోచ్‌లు విజయ్ సింగం, వినయ్ పంపారి కృషి ఎంతో ఉంది. తెలంగాణ పారా షూటర్లు సాధించిన విజయాలు నిస్సందేహంగా భారతదేశం గర్వించేలా చేశాయి. పావని కోచ్ ఆదిత్య మెహతా ఫౌండేషన్‌కు చెందిన విజయ్ మోహన్ సింఘం, కోచ్ వినయ్ కుమార్ పంపారి, టీమ్ పార్ట్‌నర్ సత్య జనార్ధన్ రాయలతో కలిసి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు, హెచ్సీయూ నుంచి వీ సందీప్ శిక్షణ ఇచ్చారు. ఇద్దరూ ఆర్4 కేటగిరీ (ఆర్4 అనేది వ్యక్తిగత వర్గం) కోసం ఆర్11 ఈవెంట్‌లో పాల్గొన్నారు.